ఆంధ్రప్రభ

# మహిళల అభ్యున్నతికి కృషి

## కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ



**హైదరాబాద్, ఆంధ్రప్రభ :** మహిళలకు సమాన హక్కుల కోసం తమ శాఖ ప్రయత్నిస్తుందని కేంద్ర కార్మిక శాఖ మంత్రి బండారు దత్తాత్రేయ తెలిపారు. మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ల అమలుకు బిజెపి కట్టుబడి ఉందన్నారు. అన్ని రంగాల్లో మహిళలకు సమాన హక్కులు కల్పించవలసి ఉందన్నారు. కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో బండారు దత్తాత్రేయ పాల్గొన్నారు. భవిష్యత్‌లో అంగన్‌వాడీ, ఆశా వర్కర్లతో పాటుగా కాంట్రాక్టు ఉద్యోగులను కూడా ఈఎస్ఐ పరిధిలోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపా రు. ఆర్థిక శాఖ అనుమతి కోరడం జరిగిందన్నారు. మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. మహిళా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించ డానికి తక్కువ వడ్డీతో రూ. 5 లక్షల వరకు ఇచ్చే రుణ సదుపాయం రూ. కోటి వరకు పెంచడం జరిగిందన్నారు.